నో ఎంట్రీ సమయంలో వచ్చే..
భారీ వాహనాలపై కఠిన చర్యలు

జరిమానాతో పాటు నిర్ణీత సమయం వరకు ఆపేస్తారు

త్వరలో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లతో సమావేశం

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): రాత్రి 10 గంటల కంటే ముందే (నో ఎంట్రీ సమయం కంటే ముందే) నగరంలోకి వస్తున్న ప్రైవేట్ బస్సులు, ఇతర భారీ వాహనాలను కట్టడి చేసేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు నగరంలో ట్రాఫిక్ రద్దీ ఉంటోంది. వివిధ కార్యకలాపాలు ముగించుకొని నగర వాసులు రాత్రి 10 గంటల వరకు ఇండ్లకు చేరుకుంటున్నారు. వ్యాపారాలతో రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఎక్కువగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే నో ఎంట్రీ సమయంలో ప్రైవేట్ బస్సులను నగరంలోకి ప్రవేశించకుండా కట్టడి చేస్తున్నారు. అయితే, చాలా వరకు ప్రైవేట్ బస్సులు రాత్రి 8 గంటల నుంచే నగరంలోకి ప్రవేశిస్తున్నాయి. వీటిపై ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. ఇక భారీ జరిమానాలు విధించడమే కాకుండా.. నో ఎంట్రీ సమయం ముగిసే వరకు ఆయా బస్సులను ఖాళీ ప్రదేశంలో ఆపేస్తారు. దీంతో 10 గంటల తరువాతే ఆ బస్సులు రోడ్లపైకి వస్తాయి. ఇప్పటి వరకు ఎన్ని జరిమానాలు విధించిన ప్రైవేట్ బస్సుల నిర్వాహకులు పట్టించుకోలేదు. ఇకపై ప్రైవేట్ బస్సులను నిర్ణీత సమయం వరకు ఆపి.. నిబంధనలు పక్కాగా పాటించేలా చేయాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు.

బస్సు ఆపరేటర్లతో సమావేశం.!

ప్రైవేట్ బస్సు ఆపరేటర్లతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. నో ఎంట్రీ సమయంలో బస్సులు నగరంలోకి ప్రవేశించడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని సూచించనున్నారు. అయితే, మినీ వ్యాన్లను ఏర్పాటు చేసి నగరంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి శివారుల్లోకి ప్రయాణికులను తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించనున్నారు. రాత్రి 10 గంటల తరువాతే నగరంలోకి బస్సులు ప్రవేశించాలనే నిబంధన ఉన్నది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పది దాటినా నగరంలో ట్రాఫిక్ తగ్గడంలేదు. దీంతో చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆయా ప్రాంతాలకు వెళ్తున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ముందుగానే ప్రైవేట్ బస్సులు నగరంలోకి ప్రవేశిస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. శివారు ప్రాంతాల్లో స్టాప్ పాయింట్ ఏర్పాటు చేసుకొని.. మినీ వాహనాల ద్వారా ప్రయాణికులను శివారు ప్రాంతాల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రైవేట్ బస్సు ఆపరేటర్లకు సూచించాలని పోలీసులు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

మన్సూరాబాద్, అక్టోబర్ 18: ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లాకు చెందిన షేక్ మౌలాన (57) ట్రాక్టర్ డ్రైవర్. వనస్థలిపురం నివాసి మధుకర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ వద్ద రెండేండ్లుగా షేక్ మౌలాన ట్రాక్టర్ నడుపుతున్నాడు. కాంట్రాక్టర్ ఆదేశాల మేరకు గురువారం లోడ్ తీసుకుని హస్తినాపురంలోని మ్యాక్స్ షోరూం వద్దకు వెళ్లాడు. సెల్లార్‌లోకి వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ షేక్ మౌలాన తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి భార్య షేక్ బిపాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిటీ పోలీసింగ్‌లో ఎస్బీ విభాగం కీలకం

నిరంతరం అప్రమత్తంగా ఉండండి

క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించండి

కొత్త వారి విషయంలో నిఘాను పటిష్టం చేయండి

సిటీ పోలీస్ స్పెషల్ బ్రాంచ్ అధికారులతో సీపీ సీవీ ఆనంద్ సమీక్ష

స్పెషల్ బ్రాంచ్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): సిటీ పోలీసింగ్‌లో స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) ఒక పిల్లర్ లాంటిదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో వెలుగుచూసిన ఘటనల నేపథ్యంలో శుక్రవారం నగర ఎస్బీ విభాగంతో సీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నగర పోలీస్ శాఖలో నిఘా విభాగం (ఎస్బీ) ఎంతో కీలకమైందన్నారు. స్థానిక కాలనీలు, బస్తీల నాయకులు, స్థానిక ప్రజలు, పెద్దలు, రాజకీయ నాయకులు.. ఇలా అన్ని వర్గాలతో నిరంతరం సంబంధాలు కలిగి ఉండి, క్షేత్ర స్థాయిలో జరిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. ఎస్బీ అధికారులు తమకు వచ్చే సమాచారం ఎక్కడి నుంచి వస్తుందనే విషయాన్ని బహిర్గతం చేయవద్దని, అలా చేస్తే తమ సోర్సు పోతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. స్పెషల్ బ్రాంచిలో విధులు అంటే కొందరు పనిష్మెంట్ పోస్టింగ్ అనే భావనతో ఉంటారని, అలా ఎవరు కూడా అనుకోవద్దని సూచించారు. ఇక్కడ పనిచేసినంత కాలం అంకితభావంతో పనిచేస్తే ఎంతో అనుభవం వస్తుందని, అది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బయట నుంచి కొత్తగా వచ్చే వారిపై నిరంతరం నిఘా అవసరమని, ఎక్కడైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నా, కొత్తవారు వచ్చినా, వారికి సంబంధించిన హోటల్స్, బస్తీ, కాలనీ వాసుల నుంచి సమాచారం వచ్చే విధంగా సోర్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌కు పలు ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం రోజు వచ్చిపోయే వారు చాలా మంది ఉంటారని, అలాంటి వారిపై నిఘా ఉండాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ సభలు, సమావేశాలు, శిక్షణా తరగతులు ఏర్పాటు చేసే వారి విషయంలో నిరంతరం సమాచారం సేకరించాలన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ సమర్థవంతంగా పనిచేయడంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అత్యంత కీలకమనే విషయాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దని సీపీ సూచించారు. ఇక నుంచి మరింత అప్రమత్తంగా ఉంటూ.. ప్రజలతో మమేకమై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సమాచారం సేకరించే విధంగా పనిచేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పాస్‌పోర్టు వెరిఫికేషన్ విషయంలోనూ ఎలాంటి అవినీతికి పాల్పడవద్దని సూచించారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ పనిచేయాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ 'ట్రూత్ ఎనీ కాస్ట్' అనే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్బీ డీసీపీ ఎస్.చైతన్య కుమార్ ఏడు జోన్ల సిబ్బంది పాల్గొన్నారు.

భోజనం చేసేందుకు వస్తే..
నగలు పోయాయి

బంజారాహిల్స్, అక్టోబర్ 18: భోజనం చేసేందుకు రెస్టారెంట్‌కు వచ్చిన వారి నగలు మాయమయ్యాయి. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పంజాగుట్ట కాలనీకి చెందిన వైవీ.మూర్తి ఈ నెల 15న తన కుటుంబ సభ్యులతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని జామూన్ హోటల్‌కు భోజనం చేసేందుకు వచ్చారు. 10 తులాల బంగారు నగలు, వజ్రపు చెవి కమ్మలతో పాటు వెండి గిన్నెను ప్యాక్ చేసి ఓ కవర్‌లో పెట్టి కారు వెనుక సీట్లో పెట్టారు. రెస్టారెంట్ వద్ద కారు పార్క్ చేసేందుకు వ్యాలెట్ పార్కింగ్ డ్రైవర్లకు ఇచ్చారు. భోజనం చేసిన తర్వాత మూర్తి కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లిపోయారు. కొద్ది సేపటి తర్వాత వారికి కారు వెనుక సీట్లో పెట్టిన నగల కవర్ గుర్తుకు వచ్చింది. కారులో చూడగా నగల కవర్ కనిపించలేదు. అన్ని చోట్లా వెతికారు. ఆ తర్వాత తాము భోజనం చేసిన సమయంలో రెస్టారెంట్ వద్ద వ్యాలెట్ డ్రైవర్లకు కారు ఇచ్చామని, ఆ సమయంలో వారు తస్కరించి ఉండవచ్చని అనుమానిస్తూ.. రెండు రోజులుగా హోటల్ వద్దకు వచ్చి వారిని అడిగారు. తాము చూడలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. దీంతో బాధితుడు మూర్తి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వ్యాలెట్ డ్రైవర్లను, సెక్యూరిటీ సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

BEFORE THE HONOURABLE ARBITRAL TRIBUNAL CONSISTING OF HON'BLE SHRI. JUSTICE GODA RAGHURAM, FORMER JUDGE, HIGH COURT OF ANDHRA PRADESH, HYDERABAD
SOLE ARBITRATOR
In the Arbitration arising out of the reference
A.A. NO. 201 OF 2023

Between:
Jhansi Lakshmi Potluri W/o. Sridhar Potluri, Aged about 50 years, Occ: Private employee, R/o. H. No.3-8-464, Plot No.13, Road No.2/1, Suryodaya Colony, L.B. Nagar, Saroornagar, Ranga Reddy-500074, Currently residing at 8908 Rose Way Trl, Texas - 75071 ...Claimant

AND

Charan Tej Kanneganti, S/o. Ramakrishna Kanneganti, aged 35 years, Occ: Business, R/o. Flat 306, Mount Meru Apartment, Banjara Hills, Road No.5, Hyderabad – 500034. ...Respondent

Whereas the Hon'ble High Court of Telangana in A.A. No. 201 of 2023 vide judgement dated 15/07/2024 has constituted the Hon'ble Arbitral Tribunal and appointed Hon'ble Justice Goda Raghuram as the Sole Arbitrator for adjudicating the dispute between the above-mentioned parties w.r.t. the Agreement of Sale dated 24.02.2020. Notices sent to the Respondent has been returned and the Claimant has filed memo seeking substitute service of notice on Respondent as you are wantedly returning the same sent to you by post and the Hon'ble Arbitral Tribunal was pleased to order substitute services on you by way of paper publication, Hence the present Paper Publication is being caused intimating you that the above said case, and it is posted on **14/11/2024**, before the Hon'ble Tribunal, therefore you the above named Respondent is required to appear either in person or through duly authorized counsel, on Thursday November 14 2024 at 6 PM at: PLOT NO. 1099, OPPOSITE METRO PILLAR NO. C-1659, ADJ. TO SBI PLATINUM BR., ROAD NO. 36, JUBILEE HILLS, HYDERABAD - 500 033, TS.

SCHEDULE OF PROPERTY IN AGREEMENT OF SALE WHICH CONTAINS THE ARBITRATION CLAUSE

All the house no. 59A-8/6-1, Plot No. 43, Vasavi Nagar, Vijayawada – 520008 with undivided share of land admeasuring 297.78 Sq. Yds. and bounded on the said house: **NORTH**: Plot No. 42, **SOUTH** : Plot No. 44, **EAST**: Plot No. 54, **WEST** : Road

// By order of the Arbitral Tribunal //
M/s. Karavadi & Associates
Represented by its partners
Anup Koushik Karavadi,
K.M Ramya Sravani, Advocates
Reg office at #102, Saanvi Nilayam, Plot No. 52, Behind the Platina, Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032.

కారు పార్క్ చేస్తే..
పంక్చర్ చేశారు

నిలదీయడంతో మహిళను

దూషించిన వ్యక్తులపై కేసు

బంజారాహిల్స్, అక్టోబర్ 18: షాపు ముందు పార్క్ చేసిన కారుకు పంక్చర్లు చేయడంతో పాటు మహిళ పట్ల తీవ్రస్థాయిలో దుర్భాషలాడిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లో నివాసముంటున్న ప్రముఖ దర్శకుడు సంకల్ప్‌రెడ్డి సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ కీర్తిరెడ్డి గురువారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్ నం.10లోని రంగ్రేజ్ ఫ్యాబ్రిక్ స్టోర్ సమీపంలో షాపింగ్ కోసం వెళ్లింది. తన హోండా సిటీ కారును షాపు ముందు పార్క్ చేసింది. షాపులోకి వెళ్లి 10 నిమిషాల తర్వాత వచ్చి చూడగా.. ఆమె కారు రెండు టైర్లలోని గాలిని ఎవరో తీసేశారు. రంగ్రేజ్ షాపులో పని చేస్తున్న ఉద్యోగులు మేకులతో టైర్లకు పంక్చర్లు చేసినట్లు తెలుసుకున్న కీర్తిరెడ్డి.. వారిని నిలదీయగా వాగ్వాదం జరిగింది. షాపు యజమాని కూడా అక్కడకు వచ్చి తీవ్ర పదజాలంతో ఆమెను దూషించారు. తన కారును ధ్వంసం చేసి, టైర్లను పంక్చర్ చేయడంతో రోడ్డు ప్రమాదం బారిన పడేదానినంటూ బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బీఎన్ఎస్ 324(4), 125, 351(2), రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలో..
ఈనెల 21నుంచి 27వరకు 163సెక్షన్

గ్రూప్-1పరీక్షా కేంద్రాల

చుట్టూ జిరాక్స్ సెంటర్లు బంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 పరీక్షల నేపథ్యంలో ఈ నెల 21నుంచి 27వరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్)సెక్షన్ విధిస్తూ పోలీసు కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసే విధంగా చర్యలు చేపడుతున్నామని, ఈ క్రమంలోనే ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలోని అన్ని గ్రూప్-1 పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల దూరం వరకు ఈ నెల 21వ తేదీ ఉదయం 6గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 6గంటల వరకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలులో ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. 163 సెక్షన్ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం నిషేధమన్నారు. అంతేకాకుండా పరీక్షా కేంద్రాల నుంచి 100మీటర్ల దూరంలో ఉన్న అన్ని ఫొటో, జిరాక్స్ సెంటర్లను సైతం మూసివేస్తున్నట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి వెల్లడించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది, మిలటరీ సిబ్బంది, హోంగార్డ్స్, విద్యాశాఖకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్, అంతిమ యాత్రలకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు.

ముగిసిన స్టేషన్ మాస్టర్స్,
లోకో పైలెట్ల ఒక్కరోజు శిక్షణ

పాల్గొన్న 250 మంది స్టేషన్

మేనేజర్లు, లోకో పైలెట్లు

ఎస్‌సీఆర్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్లు, లోకో పైలెట్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైలు ప్రమాదాల నేపథ్యంలో జరుగుతున్న మరణాలు, గాయాలకు దారితీసే అసాధారణ ఘటనల నేపథ్యంలో వాటిని నివారించేందుకు శుక్రవారం మౌలాలిలోని శిక్షణ సంస్థలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఫార్మెట్‌ను విడుదల చేశారు. రైల్వేకు సంబంధించి ఆదాయ మార్గాలు, భద్రతా చర్యలు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ వర్క్‌షాపు నిర్వహించినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఈ వర్క్‌షాపులో మొత్తం 250 మంది స్టేషన్ మాస్టర్లు, లోకో పైలెట్లు పాల్గొన్నట్టు అధికారులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చాలా అంశాలపై చర్చించడం జరిగిందని అధికారులు తెలిపారు.

యువతిపై లైంగికదాడి కేసులో 20 ఏండ్ల జైలు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 18: యువతిపై జరిగిన లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష, రూ. 6వేల జరిమానా విధిస్తూ ఎల్బీనగర్ సెషన్స్ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చినట్టు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపారు. శంషాబాద్ పట్టణంలోని ఓ బస్తీకి చెందిన మహ్మద్ ఫరీద్ 2017లో ప్రేమ, పెండ్లి పేరుతో బాధిత యువతి వెంటపడి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ముఖం చాటేశాడు. అప్పట్లో ఆర్‌జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఐబీఎంలో ఉద్యోగాలంటూ బురిడీ

భార్యాభర్తలపై చీటింగ్ కేసు

బంజారాహిల్స్, అక్టోబర్ 18: ఐబీఎం సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేసి బురిడీ కొట్టించిన భార్యాభర్తలపై జూబ్లీహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని స్రవంతి నగర్‌కు చెందిన ఆరెవరపు వాసు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. టీసీఎస్ సంస్థలో పనిచేస్తున్న సమయంలో కొంతమంది నిరుద్యోగులు ఆయనను ఉద్యోగం కోసం సంప్రదించారు. తనతో పాటు అదే సంస్థలో పనిచేస్తున్న చల్లా శ్రీరామ్ కిరణ్ తనకు చాలా సంస్థల్లో పరిచయాలు ఉన్నాయని వాసును నమ్మించాడు. ఐబీఎంలో ఉద్యోగాలు ఉన్నాయని, బ్యాక్‌డోర్ ద్వారా ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. ఒక్కొక్కరికీ రూ.2 లక్షల నుంచి రూ.2.5లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పాడు. దీంతో వాసు తనకు తెలిసిన 17 మంది వద్ద నుంచి రూ.26లక్షలు వసూలు చేసి శ్రీరామ్ కిరణ్‌తో పాటు అతడి భార్య పబ్బు సంధ్యారాణి అకౌంట్లకు పంపించాడు. కొన్నాళ్ల తర్వాత ఐబీఎం సంస్థ పేరుతో బోగస్ ఆఫర్ లెటర్లను తయారు చేసిన శ్రీరామ్ కిరణ్ వారికి ఇచ్చాడు. దీంతో వాసుతో పాటు ఇతర బాధితులు నిలదీయగా.. వేరే కంపెనీల్లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ కాలయాపన చేశాడు. నెలలు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వాసు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మున్సిపాలిటీలో గ్రామాల విలీనంపై..
ప్రభుత్వాన్ని వివరణ కోరిన హైకోర్టు

తదుపరి విచారణ ఈ నెల 21కి వాయిదా

కీసర, అక్టోబర్ 18: కీసర మండలంలోని పలు గ్రామాలను సమీప మున్సిపాలిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాంపల్లి దాయరకు చెందిన పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లిదాయర, కీసర, భోగారం, యాద్గార్‌పల్లి గ్రామాలను సమీప మున్సిపాలిటీలో విలీనం చేయడంపై విచారణ జరిపిన హైకోర్టు.. గ్రామ పంచాయతీల విలీనంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసినట్టు పిటిషనర్లు తెలిపారు. ఈ గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగించాలని రాంపల్లిదాయరకు చెందిన మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ కందాడి శ్రీనివాస్ రెడ్డి, బి.రాంబాబు, బి.లాలీయాదవ్, మహేందర్‌తో పాటు పలువురు హైకోర్టును ఆశ్రయించారు.

పోలీసుల అదుపులో సైకో కిల్లర్.?

వృద్ధ దంపతుల హత్య కేసును ఛేదించిన పోలీసులు.!

సిటీబ్యూరో, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ): శివారులోని వ్యవసాయ క్షేత్రం వద్ద వృద్ధ దంపతులను హత్య చేసిన నిందితుడిని రాచకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. సైకోగా మారిన ఓ యువకుడే ఈ హత్యలకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు హత్యలతో పాటు గతంలో జరిగిన హత్య కేసులను కూడా పోలీసులు ఛేదించినట్టు తెలిసింది. మంగళవారం రాత్రి కందుకూరు పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఉంటున్న ఊశయ్య, శాంతమ్మ అనే దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. హంతకుడు పక్కా ప్లాన్‌తో ఆధారాలు చిక్కకుండా హత్యలు చేసి పరారయ్యాడు. హంతకుడు అదే ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు.. శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

సైబర్‌క్రైమ్ పోలీసుల అదుపులో శేఖర్ బాషా

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): హర్షసాయి బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శేఖర్ బాషా అనే వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్‌లో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడంటూ బాధితురాలు శేఖర్ బాషాపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం శేఖర్ బాషాను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL



★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్: 10 సం॥ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-335089

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

BUSINESS OFFER

★ప్రతిరోజూ రూ. 3,000/- నుండి 50,000/- సంపాదించే సువర్ణావకాశం... 100% నిజం, నిజాయితీగా, చట్టబద్ధంగా, మనం సంపాదిస్తూ, 10 మందికి ఉపాధి. ఇ-బైక్ వ్యాపారం: 9030769178. NT-335086

INSURANCE

★Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826. NT-338861

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

PLOT FOR SALE



★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. ప్లాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-338776

★దసరా/దీపావళి స్పెషల్ ఆఫర్: శ్రీశైలం హైవే మెయిన్ రోడ్‌లో కందుకూర్ దగ్గర HMDA అప్రూవల్ లేఔట్ ఓపెన్ ప్లాట్లు & All Devp. విల్లాస్ కలవు. పోచారం దగ్గర HMDA లేఔట్. Ph: 7095344396. NT-335076

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

★Luxurious 3 BHK Flat for Sale: 2200 Sft., Ready to move, Each Floor One Flat, Near Astalaxmi Temple, Telephone Colony, Road No. 2, RK Puram. 9246733551, 9063829533. NT-336729

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-338777

★40 to 60 yrs. వారికి మాత్రమే, Real Estate రంగంలో భారతదేశంలోనే ప్రథమ స్థానంలోగల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309. NT-335083

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

★ఘట్‌కేసర్, జోడిమెట్ల లేడీస్ హాస్టల్‌లో వంటమనుషులు స్త్రీ/పు భార్యాభర్తలైన & హౌస్‌కీపింగ్‌కు ఒంటరి మహిళ కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-PB

★JEEVAKA INDUSTRIES PVT. LTD. An Integrated Steel Plant Chegunta Vill. & Mandal, Medak Dist. An urgent Requirement of Welfare Officer at our Manufacturing Facility. He should be able to monitor all Welfare Activities of the unit independently. Qualification: MBA (HR) with the subjects Labor Legislation, Personnel Management, Industrial Relations, HRM is must. Interested Candidates can share their profile to: jiplhrd50@gmail.com within a week. NT-331788

PLOT FOR SALE

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో.
Contact: 8106340199

కావలెను

రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ పురుషులు అర్జెంటుగా కావలెను. మదీనాగూడ, చింతల్, అమీర్‌పేట, ఎ.ఎస్.రావు నగర్.
8500199996

LOST

★I, PRAVEEN BYREDDY, S/o. Jagan Mohan Byreddy, R/o. H.No. Flat 404, Sucasa Meadows, KPR Colony, Road No. 16, Manikonda Jagir-89. I have Lost My Passport bearing No: H1410789, while traveling from Manikonda to Narsingi. If anybody found, Contact: 96039 79978. NT-334835

★I, RAMANNOLLA SANDEEP REDDY, S/o. Ramannolla Balvanth Reddy, R/o. H.No. 118, Sajjapur Village, Kohir Mandal, Zaheerabad. I Lost My Passport bearing No: M7689419 Near SBI Bank, Kollur, Hyd. If found, Call: 9494191717. NT-332538

★I, THANDA DHANUNJAYA, S/o. T.Venkataiah, R/o. H.No. 8-5-248/5, Plot No. 167, Road No. 5, Madhava Nagar, Karmanghat, R.R. Dist., T.S. I was misplaced the Original Regd. Sale Deed bearing Document No. 1445/2021. Were lost by me while travelling from Madhava Nagar, Karmanghat to L.B.Nagar on 11-07-2024. If anybody found, please Contact: 9849237995. NT-338800

★I, PREETHI KASHAPOGU, D/o. K.Sudhakar, Flat No. 503, 5th Floor, Laxmiram Splender Bldg., Attapur, Upperpally, Rajendra Nagar Mandal, Ranga Reddy District. Lost Original Passport No: N2112162 while traveling by Cab from Gachibowli to Attapur. If anyone found, please Contact: 9491136433. NT-338800

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోది స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్దేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

లోన్ నం. PHR008029131139లో 1. శ్రీ ఆనంద్ కుల్‌కర్ణి మరియు 2. శ్రీమతి అంజలి కుల్‌కర్ణి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో 16.10.2024 నాటికి బకాయిలు రూ. 75,50,261/- (డెబ్బై ఐదు లక్షల యాభై వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 04-12-2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 1,56,10,612/- (ఒక కోటి యాభై ఆరు లక్షల పది వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 15,61,061/- (పదిహేను లక్షల అరవై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లించబడేలా DD/PO ద్వారా.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	శ్రీ PLV ఆచారి గారికి అడ్రస్ చేసి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ - RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోదీ స్క్వేర్, రాణిగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద 03 డిసెంబర్ 2024న మ. 3.00 గం.వరకు.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com వద్ద ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో 04 డిసెంబర్ 2024న ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం. మధ్య. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ.వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

షెడ్యూల్–ఆస్తి వివరణ:

SRO, సంగారెడ్డి సమక్షంలో నమోదైన డాక్యుమెంటు నం.17852/2012 గల సేల్ డీడ్ ప్రకారం శ్రీ ఆనంద్ కుల్‌కర్ణి మరియు అంజలి కుల్‌కర్ణి పేరున ఉన్న ఆస్తి యొక్క సరిసమాన తనఖా.

జిల్లా రిజిస్ట్రార్ మెదక్ సమక్షంలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.17852/2018 ప్రకారం శ్రీ ఆనంద్ కుల్‌కర్ణి తండ్రి శ్రీ దీపక్ కుల్‌కర్ణి పేరున కలిగి ఉండి, మెదక్ జిల్లా, రాంచంద్రాపురం మండలం, తెల్లాపూర్ గ్రామం వద్ద గల, సర్వే నెం.433/ఎ/3, 433/ఎ/4, 433/ఎ4బి, 433/ఎ5, 433/ఎ2 3, 422/ఎఎ, 422/ఇ, 422/ఎ, 436, 419/ఎఎ మరియు 405/ఎఎ-1లో "సంకల్ప్ హోమ్స్" పేరున గల లేఅవుట్‌లో 2957 చ.అ. బిల్టప్ ఏరియాతో సహా, 40214.48 చ.గజాలు లేదా 33623.23 చ.మీటర్లు విస్తీర్ణం మొత్తం భూమిలో 267 చ.గజాలు, 223.24 చ.మీటర్లు విస్తీర్ణం సగం పూర్తయిన విల్లా నెం.36 యావత్తు, సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: విల్లా నెం.37, దక్షిణం: విల్లా నెం.35, తూర్పు: 30' వెడల్పు రోడ్, పశ్చిమం: సర్వే నెం.434 పార్ట్. పై సదరు ఇల్లు ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, పైప్ ఫిట్టింగ్స్ మరియు వాటర్ కనెక్షన్స్ మొ. వాటితో అన్ని యాక్సరీస్, విండోస్, డోర్స్, సూపర్‌స్ట్రక్చర్స్ కలిగి ఉన్నది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.axisbank.com/auction-retail** మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను చూడండి.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

ఏదేని ఇతర సహాయం కొరకు కాగోరు బిడ్డర్లు శ్రీ PLV ఆచారి (మొబైల్ నెం. 8885564949), బ్యాంక్ అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం. నుండి సా. 4.00 గం.వరకు. సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీస్‌గా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 17-10-2024, ప్రదేశం: సికింద్రాబాద్ — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500 029.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ- రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ నోటీసు రూపంలో వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/NPA తేది	సెక్యూరిటీ ఆస్తుల వివరాలు	బకాయి మొత్తం
1	**M/s. అనన్య పాలిమర్స్**, ప్లాట్ నెం. 18, S.No.176/P, ఇండస్ట్రియల్ పార్క్, ఫేజ్-3, చెర్లపల్లి గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా-500051- **(రుణగ్రహీత). శ్రీమతి దాసరి అరుణ తండ్రి మాల కొండయ్య,** నెం.3-4-16/103/సి, శాంతి నగర్ కాలనీ, రామంతాపూర్, ఉప్పల్, హైదరాబాద్. **(యజమాని)** **MPA తేది: 14/10/2024** **శాఖ: అమీర్‌పేట్-1 శాఖ, హైదరాబాద్. డిమాండ్ నోటీస్ తేది: 15.10.2024**	**చరాస్తి: టైటిల్ హోల్డర్ పేరు: M/s. అనన్య పాలిమర్స్, స్థిరాస్తి: టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి దాసరి అరుణ తండ్రి మాల కొండయ్య,** మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఘట్కేసర్ మండలం, చెర్లపల్లి గ్రామం, ఫేజ్-3 ఇండస్ట్రియల్ పార్క్ వద్ద గల 615.00 చ.మీ.విస్తీర్ణంపై కట్టడాలు (షెడ్స్)తో ప్లాట్ నెం.18 యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ప్రస్తుతమున్న 12.20 మీటర్లు వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం. 18, పడమర: ప్లాట్ నెం. 17. **రిజిస్టర్డ్ లీజ్ DD నెం.10193/2017**	రూ. **55,64,817.65** తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా
2	**1. శ్రీ సుక్క అశోక్ తండ్రి నారాయణ దాస్,** ఇం.నెం.14-11-708, జింసి చౌరా, కోమటిపురా జండా మంగళహాట్, హైదరాబాద్, తెలంగాణ-500012. **2. శ్రీమతి సుక్క సరళ భర్త సుక్క అశోక్,** ఇం.నెం.14-11-708, జింసి చౌరా, కోమటిపురా జండా మంగళహాట్, హైదరాబాద్, తెలంగాణ-500012. **MPA తేది: 09/10/2024** **శాఖ: కుందన్‌బాగ్, హైదరాబాద్. డిమాండ్ నోటీస్ తేది: 11.10.2024**	**చరాస్తి: టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ సుక్క అశోక్** తెలంగాణ రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ కలాన్ మున్సిపాలిటి, ఉప్పల్ మండలం, రామంతాపూర్, ఓల్డ్ విలేజ్ వద్ద గల, 800 చ.అ. దాని ప్లింత్ ఏరియా కలిగిన, 86.10 చ.మీటర్లకు సమానమైన 103 చ.గజాలు విస్తీర్ణం, సర్వే నెం.155లో ప్లాట్ నెం.9పై మున్సిపల్ నెం.3-2-37/8/ఎ/3 కలిగిన ఇంటి దక్షిణ పోర్షన్ యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ఇం.నెం.3-2-37/8/ఎ ఉత్తరం భాగం, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 8, పడమర: 20' వెడల్పు రోడ్	రూ. **18,36,873.34** తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా
3	**1. శ్రీ కె.జి.సురేంద్రనాద్ యాదవ్ తండ్రి కె.జి.రాజగోపాల్ నాయుడు,** టిఆర్‌టి 269 మరియు 270, GHMC ఇం.నెం.2-2-3/278 మరియు 279, ఇండస్ట్రియల్ ఏరియా, విద్యానగర్, హైదరాబాద్ **(రుణగ్రహీత). 2. శ్రీమతి కె.జి.సరేఖ యాదవ్ భర్త కె.జి సురేంద్రనాద్ యాదవ్,** ఇం.నెం.14-11-708, జింసి చౌరా, కోమటిపురా జండా మంగళహాట్, హైదరాబాద్, తెలంగాణ-500012. **(సహ-రుణగ్రహీత).** **MPA తేది: 25/09/2024** **శాఖ: న్యూ నల్లకుంట శాఖ డిమాండ్ నోటీస్ తేది: 11.10.2024**	**స్థిరాస్తి:** ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ, విద్యానగర్, హైదరాబాద్ వద్ద గల MCH నెం.2-2-3/278, 2-2-3/279, విస్తీర్ణం 186.06 చ.గజాలు లేదా 155.60 చ.మీటర్లు మరియు 44.17 చ.గజాలు లేదా 36.93 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన క్వార్టర్ TRT-269 మరియు TRT-270 ఆవరణలో 169 చ.గజాలు విస్తీర్ణపు భూమి యావత్తు, **సరిహద్దులు:** TRT-269 సరిహద్దులు: ఉత్తరం: క్వార్టర్ నెం.TRT-272 , దక్షిణం: క్వార్టర్ నెం.TRT-268, తూర్పు: రోడ్, పడమర: క్వార్టర్ నెం.TRT-304. TRT-270 సరిహద్దులు: ఉత్తరం: క్వార్టర్ నెం.TRT-271 , దక్షిణం: క్వార్టర్ నెం.TRT-268, తూర్పు: గార్డెన్, పడమర: రోడ్. 169 చ.గజాలకు సరిహద్దులు: ఉత్తరం: క్వార్టర్ నెం.TRT-269 , దక్షిణం: క్వార్టర్ నెం.TRT-268, తూర్పు: రోడ్, పడమర: క్వార్టర్ నెం.TRT-304.	రూ. **25,49,175.27** తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్ కొరకు చర్యలు చేపట్టబడుతున్నవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవల్సిందిగా పై రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించు విధంగా)లను ఇందుమూలముగా కోరడమైనది. లేని యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

తేది: 18-10-2024, ప్రదేశం: హైదరాబాద్. — **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**